విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 5 మే 2025 పేజీలు : 5 వెల : 2.00

# బెంగళూరు ఘటన హృదయ విదారకం: ప్రధాని మోదీ



బెంగళూరులోని ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా జరిగిన విషాద ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇది హృదయ విదారక ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన సానుభూతి తెలియజేస్తూ ఒక్కో కుటుంబానికి రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు.గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్‌లో ట్వీట్ చేశారు.చిన్నస్వామి స్టేడియం ప్రాంగణానికి సమీపంలో ఉన్న డ్రెయిన్‌పై ఉంచిన తాత్కాలిక స్లాబ్‌పైకి భారీగా జనం చేరడంతో అది కూలిపోయిందని తెలుస్తోంది. ఫలితంగా తొక్కిసలాట జరగగా, 11 మంది మృతిచెందారు. పలువురు గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనం విపరీతంగా తరలివచ్చారు. అభిమానులు తమ క్రికెట్ జట్టు హీరోలను చూసేందుకు తెగ ఆసక్తి చూపించారు.

# చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట

## కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం



కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆర్సిబి విజయోత్సవ ర్యాలీలో తీవ్ర విషాదం నెలకొంది.ఆటగాళ్లను చూసేందుకు స్టేడియం వద్ద భారీ సంఖ్యలో ఆర్సీబీ అభిమానులు గుమిగూడారు. ఈ క్రమంలోనే చిన్నస్వామి స్టేడియంలోకి దూసుకెళ్లడంతో గేటు విరిగిపడింది. దీంతో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది మరణించగా.. పదుల సంఖ్యలో అభిమానులకు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ విషాధ ఘటనపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా స్పందించారు. 18 ఏళ్ల తర్వాత ఆర్సీబీ ఐపీఎల్ గెలుచుకోవడంతో ఓపెన్ టాప్ బస్సులో ర్యాలీ నిర్వహించాలని కర్ణాటక ప్రభుత్వం భావించిందని. కానీ ప్రస్తుత విషాద ఘటన నేపథ్యంలో దాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడించారు.కర్ణాటక విధానసౌధ వద్ద అధికారిక సన్మాన కార్యక్రమంతో ప్రారంభమైన ఈ ఆర్సీబీ విక్టరీ పరేడ్ చిన్నస్వామి స్టేడియంలో ఘనంగా ముగుస్తుందని అంతా భావించారని పేర్కొన్న డీకే శివకుమార్. అభిమానులు భారీగా తరలి రావడంతో వారిని నియంత్రించడం బెంగళూరు పోలీసులకు చాలా కష్టంగా మారిందని తెలిపారు. కర్ణాటక, ఆర్సీబీ పట్ల తాము చాలా గర్వంగా ఉన్నామమని 18 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత ఆర్సీబీ ఐపీఎల్ గెలిచిందని పేర్కొన్నారు. విరాట్ కోహ్లీ విధేయత రాయల్టీని చెల్లించిందని తెలిపారు. అయితే ఆటగాళ్లను చూసేందుకు వచ్చిన జనం.నియంత్రించలేని గుంపు అని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బెంగళూరు, కర్ణాటక ప్రజలందరికీ డీకే శివకుమార్ క్షమాపణలు చెప్పారు. తాము ఊరేగింపు చేయాలనుకున్నామని. కానీ గుంపును నియంత్రించలేకపోయామని వెల్లడించారు. చిన్నస్వామి స్టేడియం వద్ద పరిస్థితి వేగంగా చేజారిపోయిందని అభిమానులు స్టేడియం గేట్ల వైపు దూసుకురావడం ప్రారంభించడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. పోలీసులు లాఠీఛార్జ్‌కు ప్రయత్నిస్తుండగా ఫ్యాన్స్ స్పృహ కోల్పోయి కిందపడిపోవడంతో వారిని తొక్కుకుంటూ పోయినట్లు ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆర్సీబీ ఫ్యాన్స్‌ను నియంత్రించడానికి 5 వేల మంది పోలీసు సిబ్బందిని మోహరించినట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇక 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీ కప్ సాధించిన ఉత్సాహాన్ని సెలబ్రేట్ చేసుకునేందుకు ఓపెన్ టాప్ బస్ పరేడ్ నిర్వహించాలని భావించామని ప్రస్తుతం ట్రాఫిక్ సమస్యలు, ఇతర కారణాల వల్ల దాన్ని విరమించుకున్నట్లు డీకే శివకుమార్ స్పష్టం చేశారు.

# జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం




జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.ఇబ్రాహింపట్నం మండలం రాజేశ్వర్రావుపేట నుండి మెట్‌పల్లి వైపు ఇటుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను వెనుక నుండి బలంగా ఢీ కొట్టిన నిజామాబాద్ డిపోకు చెందిన ఎలక్ట్రికల్ బస్సు.బస్సు వేగంగా వచ్చి ఢీకొనడంతో ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడగా బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జయ్యింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ కాలుకు తీవ్రమైన గాయం అయ్యింది. డ్రైవర్ ను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా.. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో మరో ప్రమాదం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చౌటుప్పల్ మండలం కైతపురం వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్ లారీని వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్ డ్రైవర్?తో పాటు ఓ ప్రయాణికురాలు మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బస్ బ్రేక్ డౌన్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో బస్ ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జు అయ్యింది. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


# అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎగ్ బిర్యానీ




రాష్ట్రంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎగ్ బిర్యానీ అందించనున్నారు. వారానికి రెండు, మూడు సార్లు వడ్డించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఇస్తున్న భోజనాన్ని మరింత రుచికరంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ విషయాన్ని పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు.ఇవాళ రాజేంద్ర నగర్ లో నిర్వహించిన తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేధోమధన సదస్సులో ఆమె మాట్లాడారు. చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా చర్యలు తీసుకోనున్నట్టు ఆయన తెలిపారు. బడి గంట తరహాలో అంగన్వాడి కేంద్రాల్లోనూ బెల్సును తీసుకురావాలని సూచించారు. ఉదయం గంటను మోగించడం ద్వారా చిన్నారుల్లో ఉత్సాహం క్రమశిక్షణ పెరుగుతాయని అన్నారు. అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు సకాలంలో వచ్చేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. పిల్లలు ఉల్లాసంగా గడిపేలా 57 రకాల ఆటవస్తువులను అంగన్ వాడీ కేంద్రాల్లో అందుబాటులో పెడతామని తెలిపారు. అంగన్వాడి టీచర్లు హెల్పర్ల పని ఒత్తిడిని తగ్గించేందుకు త్వరలో 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ మూలంగా కాస్త ఆలస్యమైందని, త్వరలో ఆ పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు.అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు నేల మీద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను తొలగించేందుకు అంగన్వాడి కేంద్రాలకు బెంచీలను సరఫరా చేస్తామన్నారు. అంగన్వాడి టీచర్లు ప్రస్తుతం వినియోగిస్తున్న మొబైల్ స్థానంలో అధునాతన మొబైల్స్ ను త్వరలో అందజేస్తామన్నారు. అంగన్వాడి కేంద్రాలను అక్షర జ్ఞానానికి, పోషకాహారానికి, ఆరోగ్యానికి, ఆటవిడుపునకు, మేధో వికాసానికి కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. అంగన్ వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ దీటుగా తీర్చిదిద్దబోతున్నట్టు ఆమె వివరించారు. అంగన్వాడీ కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేసే సప్లయర్స్ ను బ్లాక్ లిస్టులో పెడుతున్నామని మంత్రి వివరించారు.ఇందిరమ్మ అమృతం ద్వారా కౌమార బాలికలకు పోషకాలతో కూడిన చిక్కిలను పంపిణీ చేస్తున్నామని వివరించారు. అంగన్వాడీలు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సెల్ఫీ విత్ అంగన్వాడీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అడ్మిషన్లు పెంచేందుకు అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి



హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డయాలసిస్ కేంద్రం, ఐసీయూ, వార్డులు, ఓపి విభాగం పరిశీలించారు. నవజాత శిశువుల వార్డు సందర్శించి పిల్లలకి వచ్చిన సమస్యల గురించి తెలుసుకున్నారు. లేబర్ రూమ్, వార్డులు పరిశీలించి గర్భిణీ బాలింతలతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవం ప్రాధాన్యతను అక్కడి మహిళలకు వివరించారు. ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది, ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. నవజాత శిశువులు, పిల్లల సేవల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్యాంపును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డి సి హెచ్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నారాయణరెడ్డి, ఆర్ఎంవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో చందు, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం



**-డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి...**

**జహీరాబాద్, జూన్ 4 (మన వార్త):** రాష్ట్రంలోని ప్రతి పేదవారి సొంతింటి కల నేరవేర్చడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం మాడ్గి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉజ్వల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, పునాది తీసి పనులు ప్రారంభించారు. స్థానిక నాయకులు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, మాజీ సోసైటి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, ఎంపిడివో, ఇతర అధికారులు, మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**శంకరపట్నం:జూన్4(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు,మాజీ జెడ్పీటీసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్యకర్తలు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి




**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**జైనూర్ జూన్ 4 ( మాన వార్త )** ప్రతినిధి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని జైనూర్ మండలం కేంద్రంలోని గౌరికోలాంగూడ కు వెళ్లే రోడ్డు మార్గంలో గల లో లెవెల్ వంతెన పనులు, జైనూర్ బస్ స్టాప్ సమీపంలో నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో ఫాగింగ్ మిషన్ అందుబాటులో ఉంచుకోవాలని, రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అధిక వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాలలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి క్లోరినేషన్ చర్యలను రోజు క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు మంజూరైన మందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని, మొదటి మార్క్ అవుట్ ఫోటోలను ఈ నెల 9వ తేదీలోగా అన్ని గ్రామపంచాయతీలలో పూర్తి చేయాలని తెలిపారు. పి. వి. టి. జి. గ్రామాలలో లబ్ధిదారుల కుటుంబ వివరాలు జన్ మన్ యాప్ లో నమోదు చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలోని గర్భిణుల జాబితా సేకరించి రానున్న వర్షాకాలంలో ప్రతివ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సంబంధిత ఆసుపత్రులలో చేర్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులలో వ్యవసాయానికి సంబంధించిన పనులు, భూగర్భ జలాలు పెంపొందించే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, రానున్న వర్షాకాలంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు ఎందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఉపాధి హామీ ఎ.పి.ఓ., ఇంజనీరింగ్ కన్సల్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ డేవిడ్




**భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు అడిషనల్ కలెక్టర్ డేవిడ్**

**జైనూర్, జూన్ 4 ( మాన వార్త )** ప్రతినిధి భూ సమస్యల పరిష్కారానికి భూభారతి పథకం పై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆశిఫాబాద్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ విభాగం ) డేవిడ్ అన్నారు బుధవారం మండలంలోని పవర్ గూడ లో జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుండి భూ సమస్యలపై వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. రెవెన్యూ సదస్సులు పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సదస్సులో జైనూర్ ఆర్ ఐ మోహన్, రెవెన్యూ ఉద్యోగులు సందీప్, భరత్, విట్టల్, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి...




**జమ్మికుంట, జూన్ 04( మన వార్త ప్రతినిధి):**

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి అని జమ్మికుంట మండల తహసిల్దార్ తెలిపారు.జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో బుధవారం తహసిల్దార్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వివిధ భూ సమస్యలపై గ్రామ రైతుల వద్ద నుండి 100 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ,శంకర్, ఎం పీ ఓ లు,సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వం కులగణన షెడ్యూల్ ను తక్షణమే ప్రకటించి, బీసీ రిజర్వేషన్ల బిల్లులను,శాస్త్రీయంగా, చట్టబద్ధంగా ఆమోదించాలని విజ్ఞప్తి



**పొలాస నరేందర్ అధ్యక్షులు, బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా,**

**వేములవాడ , జూన్ 04 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

తెలంగాణ రాష్ట్రంతో పాటుగా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో బీసీ చైతన్యం వెల్లివిరుస్తుడడం, దేశమంతా బీసీ వర్గాలు , సామాజికవేత్తలు,ఉద్యమకారులు కులగణన చేయాలని నిప్పుల కుంపట్లయి బగ్గుమంటూ అనేక రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని,బీసీ కులగణన జరిగితే బీసీ జనాభ దామాష ప్రాతిపదికన స్థానిక సంస్థలలో,చట్ట సభల్లో రిజర్వేషన్లు పొంది బీసీలకు సంపూర్ణ న్యాయం జరిగినట్లు అవుతుందని,బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు అవుతుందని,స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగ ఫలాలు సిద్దించినట్లు అగునని బీసీ సామాజిక వర్గాల సుదీర్ఘకాలం చేసిన పోరాటాల మేరకు ఎప్రిల్ 30 న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.బ్రిటీష్ వారి పాలనలో మన దేశంలో కులగణన జరిగిందని,మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు బీసీ కులగణన జరుగక పోవడం విచారకరమని,ఒకవేళ మన దేశంలో కులగణన జరిగి ఉంటే,దేశంలో ఏ సామాజిక వర్గం వారు ఎంత మంది ఉన్నారన్న విషయం తెలుస్తుండేదని,వాటికి సంబంధించిన లెక్కలు ఉండేవని వాటి ఆధారంగా బీసీలకు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా, ఉద్యోగ పరంగా ప్రభుత్వాల ద్వార న్యాయం జరిగేదని నరేందర్ అన్నారు.దేశవ్యాప్తంగా జనగణనతో పాటుగా కులగణన చేపట్టుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని సుమారు ఒక మాసం గడుస్తున్నప్పటికి నేటికీ కులగణనకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించక పోవడంతో బీసీ వర్గాలు నిరాశ, నిస్పృహకు గురి అవుచున్నారని,తక్షణమే కులగణన షెడ్యూల్ ప్రకటించాలని,కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోదించాలని,చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,కేంద్ర మంత్రి వర్గంలో బీసీ సంక్షేమము కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.రేపు సిఎం గారి అధ్యక్షతన జరుగనున్న కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యంపై చర్చించి తగిన నిర్ణయాలు గైకోణాలని రాష్ట్ర ప్రభుత్వంను పొలాస నరేందర్ కోరారు.

## మండల కేంద్రంలోని రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చిన్నశంకరంపేట**

**జూన్ 4(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రేషన్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేయడంతో ప్రజలు సంతోషిస్తున్నారన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం సరపరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు మూడు నెలల రేషన్ బియ్యాన్ని తీసుకోవాలని ఆలస్యమవుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ డీలర్లు వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా బియ్యాన్ని సరఫరా చేయాలని సూచించారు. రేషన్ బియ్యం సరపరా డిజిటల్ మిషన్ రిసిప్టును ఆయన పరిశీలించి, రేషన్ డీలర్లకు పలు సూచనలు అందజేశారు. వినియోదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్, ఆర్ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 15వ తేదీ లోపు భూ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం..



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**చిన్నశంకరంపేట, జూన్ 4 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరుగుతుందని, రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. చిన్నశంకరంపేట మండలంలోని చందాపూర్, కొరివిపల్లి, గ్రామాల్లో రెండో రోజు బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు.జిల్లా కలెక్టర్ భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని, రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు, భూ సమస్యలపై రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుంచి భూ సమస్యలపై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతో గ్రామాలలో నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూమిలో కాస్తులో ఉండి భూ సమస్య ఏర్పడితే తక్షణ పరిష్కారం లభిస్తుంది అన్నారు. కొన్ని గ్రామాల్లో చిన్న చిన్న పొరపాట్లతో భూ సమస్యలు చాలా ఉన్నాయని, రెవెన్యూ గ్రామాల్లోని భూ భారతి రెవెన్యూ సదస్సును ఏర్పాటుచేసి సమస్యలు పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుని జీవనం కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ భూమిని అమ్మిన కొన్న చట్టరీత్య చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆగస్టు 15 తేదీలోపు భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి స్ట్రీట్ లైట్స్ గురించి జిహెచ్ఎంసీ కార్యాలయంలో చర్చ



**శేరిలింగంపల్లి, జూన్ 04 (వాన వార్త ప్రతినిధి)**

జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న స్ట్రీట్ లైట్స్ మరియు పలు సమస్యలపై మేయర్ ద్వారా అధికారులను ప్రశ్నిస్తూ, ప్రసంగించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

# పేదోడి సొంతింటి కళ సాకారమవుతుంది..



**లి ప్రణవ్ బాబు.**

**వీణవంక, జూన్ 04( మన వార్త ప్రతినిధి):**

కాంగ్రెస్ పార్టి తోనే పేదోడి సొంతింటి కళ సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టి హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు అన్నారు.వీణవంక మండలం చల్లూరు గ్రామ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు బుధవారం ప్రణవ్ బాబు పట్టాలు అందజేశారు.ఐలాబాద్ నుండి బైక్ ర్యాలీగా చల్లూరు కి వచ్చి 45 మంది లబ్ధిదారులకు ముగ్గుపోసి,కొబ్బరికాయ కొట్టారు.10 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న కళ నిజమైన వేళ సంతోషంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సంబంధిత మంత్రులకు, నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో బీర్ల అనిత ప్రత్యేక పూజలు...



**అమ్మవారికి బోనం వడి బియ్యం సమర్పిణ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం బ్రిడ్జ్ పక్కన కొలువుదీరి ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత బుధవారం రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , బోనాలు చేసి అమ్మవారికి సమర్పించిన అనంతరం వడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత కు శాలువాలు కప్పి సన్మానించిన అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రసాదాన్ని అందజేశారు. ఈ ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా రాష్ట్ర మరియు జిల్లా ప్రజలకు సమృద్ధిగా ఉండాలని వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు ఇంట సిరులు కురవాలని కోరుకున్నట్లు తెలిపారు.

## పేదల సొంతింటి కల నెరవేరనుంది....



**రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొచ్చింది.**

**మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంత ఇంటి కల సహకారం చేసేందుకు గాను ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొని రావడం జరిగిందని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధ వారం రోజు చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మండలం , సంస్థనారాయణ పూర్తిగా మండలం లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఇండ్ల పత్రాలను మునుగోడు శాసనసభ్యులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లడుతూ నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆలస్యమైన విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత మాపై ఉందన్నారు. సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి స్టీలు , సిమెంట్ యాజమాన్యంతో మాట్లడి తక్కువ ధరకు సిమెంటు , స్టీల్ అందించేలా కృషి చేయడం జరుగు తుందన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత పరంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి , అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## సిఎం సభకు వేలాదిగా తరలి రావాలి...




**కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమల పురం గ్రామ వేదికగా సుమారు 1500 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని , ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జూన్ 6 వ తేదీ శుక్రవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , అలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని , ఏర్పాట్లును అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.తెలంగాణలోని ప్రతి నియోజక వర్గ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపి వాటిని ఆచరణలో చూపిస్తున్నారన్నారు. ఈ మెరకు ప్రతి ఎమ్మెల్యే తో మాట్లాడి కొన్ని సంవత్సరాలుగా శాశ్వతంగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు. అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని , ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి , రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఇతర మంత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు.రాష్ట్ర అధిష్టానం మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు , నాయకులు , ప్రజా ప్రతినిధులు , యువకులు , తరలివచ్చి సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.

## డ్రైవర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న బీపిసిఎల్ డిపో డిఎం



**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జూన్ 4 మనవార్త.** బీపిసిఎల్ డిపో డిఎం, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అంటూ మమ్మల్ని కనీసం మనుషులుగా కూడా చూడడం లేదంటూ బిపిసిఎల్ డిపో ముందు ఆందోళనకు దిగిన డ్రైవర్లు. మాకు భార్య పిల్లలు ఉన్నారు మా పిల్లలతో సరదాగా గడపకుండా ఆదివారం కూడా డ్యూటీ చేపిస్తున్నారు అంటూ మండిపడుతున్న డ్రైవర్లు. మాకు ఆదివారం సెలవు కావాలని, అలాగే బిల్లులు తొందరగా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఇదేంటని ఎవరైనా అడిగితే వారి ఐడి కార్డులు తీసుకొని వారి బండ్లు లాక్ చేస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు. లాక్ చేసిన బండ్లను తొందరగా అన్లాక్ చేయాలని, డ్యూటీకి వస్తే డిపో వాళ్లతో డ్యూటీకి రాకపోతే ట్రాన్స్పోర్టర్లతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, డిపో లోపల కనీస వసతులు కరువయ్యాయని, లైన్లో బండ్లను గంటల తరబడి ఆపకుండా చూడాలని,అలాగే గంటలోపు బిల్లులు ఇవ్వాలని, లేనిపక్షంలో మళ్లీ ధర్నాకు దిగుతామని డ్రైవర్లు హెచ్చరించారు.

## తల్లిదండ్రులులేని యువతి వివాహానికి దాతల సహకారం




**-పుస్తే మెట్టెలు అందజేసిన గోలి మమత- సంతోష్ దంపతులు.**

**గజ్వేల్ జూన్ 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తల్లిదండ్రులు లేని అనాధ యువతి వివాహానికి మేమున్నామంటూ మానవతావాదులు మానవత్వంతో ముందుకు వచ్చి వివాహ పెద్దలుగా మారి చిన్నార్సాని అనూష - మధు నూతన వధూవరుల వివాహం జరిపించారు. ఎవరు లేరని అధైర్య పడవద్దు, అండగా ఉంటామని మానవత్వం చాటుకుని పుస్తె మెట్టెలు అందించారు గోలి మమత- సంతోష్ దంపతులు. బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ డా.అంబేద్కర్ ఫంక్షన్ హాల్ లో తల్లిదండ్రులు లేని యువతి చిన్నార్సాని అనూష - మధు వధూవరుల వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించి దాతలు బహుకరించిన పెళ్లి సామగ్రిని అందజేయడం జరిగిందని సిద్దిపేట జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు డా.దేశబోయిన నర్సింలు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు నా అనేవారు ఎవరు లేరని ఎప్పుడు కూడా కృంగిపోవద్దని ఎంతోమంది మానవత్వంతో అండగా నిలబడతారని మనోధైర్యంగా ఉండాలని అధైర్యపడవద్దన్నారు. తల్లిదండ్రులు లేని యువతిని వివాహం చేసుకోవడానికి ముందుకు వచ్చిన మధును ప్రత్యేకంగా అభినందించారు. జీవితాంతం తల్లిదండ్రులు లేని లోటు లేకుండా క్షేమంగా చూసుకోవాలని సూచించారు. అనూష తల్లిదండ్రులు చనిపోయిన నాటి నుంచి జిల్లా బాలసదనంలో ఉంటూ విద్యాభ్యాసం కొనసాగించిందన్నారు. చదువులు పూర్తయిన తర్వాత వివాహం చేసుకోవడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన అనూష వివాహానికి అఖిల రాజ్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్ఐ తౌడ సత్యనారాయణ, సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, బిక్కుమల్ల సంతోష్ గుప్త లు కలిసి క్వింటాల్ 75 కిలోల బియ్యం అందజేశారు. ఎన్ఆర్ఐ సరిత, కండక్టర్ జయేందర్ రెడ్డి డ్రెస్సింగ్ టేబుల్ బహుకరించారు.జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు పట్టు వస్త్రాలు అందజేశారు. బాలల పరిరక్షణ అధికారి రాజు రైస్ కుక్కర్ అందజేశారు. అనూష వివాహానికి సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు బాలచంద్రం, అంజమ్మ, మంజుల,ఎస్ ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, యాదగిరి, కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పదిఎండ్ల కల నెరవేరిన వేల



**కమలాపూర్ జూన్ 04(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రటరీ ఝాన్సీ గారి అధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ధృవీకరణ ప్రతం అందచేసారు పేదింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని కొనియాడారు.ఇందిరమ్మ ఇళ్ల ధ్రువీకరణ పత్రాలు అందుకున్న వారు సంతోషాన్ని వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైస శరత్, మహమ్మద్ తాజ్, రవిచందర్, పావని, కురిమిండ్ల రమ, మాజీ సర్పంచ్ జవ్వాజి పద్మ కుమారస్వామి, హుజూరాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వాసాల శ్రీనివాస్, డైరెక్టర్ బిక్షపతి, తోట శంకరయ్యా, తాలపల్లి కుమారస్వామి, తాలపల్లి.గణేష్, ఎలుగం రవి, కొల్లూరి రమేష్, రఫీ, జలీల్, మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. తమ సొంత ఇంటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు రైతులకు ఇచ్చిన హామీలను చేయాలని



**గంభీరావుపేట జూన్ 4 మన వార్తా ప్రతినిధి.** భారతీయ జనత పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరపున ఎమ్మార్వో కార్యాలయంలో మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ మరియు గత రబీ ఖరీఫ్ మరియు ప్రస్తుత సంవత్సరా ఖరీఫ్ పంటలకు రైతు భరోసా (రైతుబంధు) ఎకరాకు 6000 చొప్పున మూడు గంటలకు గాను 18వేల రూపాయలు బాకీ పడ్డ డబ్బులను వెంటనే చెల్లించాలని అంతే కాకుండా రైతు కూలీలకు 12 వేల రూపాయలను వెంటనే చేతకాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని భాజపా మండల అధ్యక్షులు కోడె రమేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గంట అశోక బిజెపి సీనియర్ నాయకులు నాగరాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ విగ్నేష్ గౌడ్ మల్లేష్ యాదవ్ ఎల్లెందర్ దేవేందర్ యాదవ్ ప్రశాంత్ రావు నరేష్ స్వామి దేవరాజు మోహన్ నర్సింలు రాజు రామచంద్రం ప్రభాకర్ నవీన్ అంజన్ రావు సంతోష్ శ్రీనివాస్ ఎల్లం రాజిరెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఆనందరావు ఫౌండేషన్,రాఘవేంద్ర హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో డప్పుల పంపిణీ..

**ఇల్లంతకుంట జూన్ 04 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలో ఈనెల 4,5 తేదీన జరిగే ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా ఆనందరావు ఫౌండేషన్ మరియు రాఘవేంద్ర హాస్పిటల్ వారు డప్పులు పంపిణీ చేయడం జరిగింది.అలాగే ప్రతి సంవత్సరం ఉచిత వైద్య శిబిరాన్ని రెండు రోజులు నిర్వహిస్తున్నట్టు డాక్టర్ శరత్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి వెంకటేశ్వర్ రావు,ఎల్లమ్మ తల్లి ఆలయం అధ్యక్షులు కంది రాజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ తిరుపతి,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిగుల్ల విజయ్ దొమ్మాటి సంతోష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ అడ్మిషన్స్



**గంభీరావుపేట. జూన్ 4 మన వార్త ప్రతినిధి.**

డ్రైవ్ లో భాగంగా ఈరోజు . శ్రీనివాస్ డి ఐ ఈ ఓ ఆధ్వర్యంలో లింగన్నపేటలో 10వ తరగతి పాసైన విద్యార్థిని, విద్యార్థులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీధర్ మరియు కళాశాల అధ్యాపక బృందంగజానంద్,శ్రీనివాస్ ఎంపాపారావు .సత్యనారాయణ సిహెచ్ రవి శ్రీధర్ మరియు కళాశాల బృందం పాల్గొనడం జరిగింది.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ



**గంభీరావుపేట. జూన్ 4 మనవార్త ప్రతినిధి.**

గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీ ముబారక్ ఫంక్షన్ హాల్లో గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 40 మంది లబ్ధిదారులకు 11 లక్షల 65000 రూపాయల సీఎంఆర్ఎఫ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పర్ష హన్మాన్లు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మరిశెట్టి తిరుపతి, మల్యాల రాజవీర్, అక్క పెల్లి బాలయ్య, కూడేల్లి ప్రవీణ్ కుమార్, ఎడబోయిన ప్రభాకర్, అజ్మీర్ భాస్కర్ నాయక్, నుశ్రత్తుల్లా, దేశెట్టి శేఖర్, బంగ్లా రాజు గౌడ్, సంగం రాజులు ,లక్కం నాంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## న్యాక్ సంస్థ ద్వారా ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ



**గంభీరావుపేట జూన్ 4 మనవార్త ప్రతినిధి**

కార్యక్రమంలో న్యాక్ ట్రైనర్ కే సంతోషి వారి చేతిల మీదుగా లబ్ధిదారులకు ఈరోజు జిల్లాలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో న్యాక్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి హమీద్ అలాగే మరియు గంభరావుపేట మండల మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి నాయకులుపర్శ హనుమాన్లుఅన్న చందు గౌడ్ యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్...



**ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి , వికారాబాద్ శాసనసభ్యులు ప్రజల నాయకుడు పేదల పెన్నిధి గడ్డం ప్రసాద్ కుమార్ ను బుధవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మర్యాద పూర్వంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గడ్డం ప్రసాద్ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన పేరున అర్చన చేపించి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అదే విధంగా ఈ నెల జూన్ 6వ తేదీ శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ఆహ్వానించారు.

## భద్రకాళి ఆలయ సమీపంలో రూ. 1.3 కోట్ల వ్యయంతో వేద పాఠశాల నిర్మాణం



భద్రకాళి సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యల తో కలిసి ప్రారంభించిన మంత్రి కొండా సురేఖహనుమకొండ జూన్ 04(మనవార్త ప్రతినిధి):వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా వేద పాఠశాలను రూ. 1.3 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.బుధవారం భద్రకాళి దేవస్థానం సమీపంలో రూ.1.3 కోట్ల వ్యయంతో శ్రీ భద్రకాళి సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయ భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ల తో కలిసి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభిచారు.అదేవిధంగా భద్రకాళి ఆలయం ముందు రాజగోపుర నిర్మాణ పనుల శిలాఫలకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు,ఇతర వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వేద పాఠశాల భవన నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు.ఆర్కియాలజీ పరిధిలో ఉన్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.ఫోర్ట్, వరంగల్ లో వెతికితే 14 ఆలయాలు బయటకు వచ్చాయని అన్నారు.ఆలయాలు చెక్కుచెదరకుండా ఉన్నాయని,ఆలయాల్లోపల విగ్రహాలు లేవని పేర్కొన్నారు.సమస్య ఎక్కడ వస్తుందంటే ఆర్కియాలజీ వాళ్లను అడిగినప్పుడు ఉన్నదున్నట్లు ఉంచి పూజలు చేసుకోవాలని,ఏ పని చేయడానికి వీలులేదని వారు చెబుతున్నారని అన్నారు. ఆర్కియాలజీ పర్మిషన్కు రాయనున్నట్లు తెలిపారు.ఆలయాలకు సంబంధించి చరిత్ర ఉందని,ఆ చరిత్ర ప్రకారం ఆ దేవుళ్లను ప్రతిష్టించి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.ఫోర్ట్ వరంగల్ కు చాలామంది సందర్శకులు వస్తుంటారని,ఆలయాల పునరుద్ధరణతో టూరిజం స్పాట్ గా డెవలప్ అవుతుందన్నారు. దీంతో రెవెన్యూ అభివృద్ధి చెందుతుందన్నారు.అన్ని దేవాలయాలను పరిశీలించాలని, సరైన మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని సలహాదారు గోవిందు హరి కి సూచించినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో వరంగల్ లోని దేవాలయాలను మరింత అభివృద్ధి చేసి ఎక్కువమంది భక్తులు సందర్శించుకునే విధంగా మంచి మార్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వరంగల్ నగరం చారిత్రాత్మక నగరం అని,కాకతీయులు ఏలిన ఈ నగరానికి తిరిగి ఆ వన్నెను తీసుకురావడానికి పాలకులుగా తమపై బాధ్యత ఉందన్నారు.వేద పాఠశాల లేక వేదభ్యాసకులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తనకు తెలుసునని,భవన నిర్మాణం పూర్తయితే ఆ ఇబ్బందులు తీరుతాయన్నారు.వేద పండితులు దేవాదాయ శాఖకు ఎంతో అవసరమని,వేదాభ్యాసకులు వేద పఠనం విజయవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు.వేదాభ్యాసకులు రానున్న రోజుల్లో మంచి వేద పండితులుగా పేరు తెచ్చుకోవాలన్నారు.భద్రకాళి దేవస్థానం అభివృద్ధికి భవిష్యత్తులోనూ కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి అసిస్టెంట్ కమిషనర్ శేషు భారతి , కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, ట్రస్టీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష...



**పాల్గొన్న ప్రభుత్వ విప్..జిల్లా కలెక్టర్..ఆలయ ఈఓ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులపై దేవస్థానం కార్యాలయంలో బుధవారం రోజు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. సమీక్ష సమావేశానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , దేవాదాయ శాఖ డైరెక్టర్ ఆలయ ఈఓ వెంకట్రావు , స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి , దేవస్థాన , వివిధ శాఖల అధికారులు హాజరై ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన అధికారులు.

## విత్తనాలు అధిక ధరలకు అమ్మితే



**కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు జూన్ 4 మనవార్త**

ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు అధిక ధరలకు,కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని సమస్త విత్తన ఎరువుల,పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పోలీస్, వ్యవసాయ శాఖలతో టాస్కోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోర్స్ బృందాలు ములుగు జిల్లాలోని ప్రతి విత్తన షాపులని విధిగా తనిఖీ చేయాలని ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వారి దృష్టికి వచ్చినచో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గాని చట్ట ఉల్లంఘన చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి,ఎన్ .రవీందర్ డిఎస్పీ, సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, ఏటూరు నాగారం, టాస్కోర్స్ సిఐ రమేష్,సమస్త మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ సీడ్, పెస్టిసైడ్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## 16 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు విజయవంతం -తూప్రాన్ ఆర్ డి వో జయ చంద్రారెడ్డి



**తూప్రాన్ జూన్ 4 (మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)**

తూప్రాన్ డివిజన్ పరిధిలోని 6 మండలాలలో 16 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు పూర్తి చేశామని ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు 16 గ్రామాలలో ప్రజల నుండి 546 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తులు పరిశీలించి అందరికీ తగిన పరిష్కారాన్ని అందిస్తామని తెలిపారు. తూప్రాన్ మండలం లోని వట్టూర్ , పడాలపల్లి మరియు మాసాయిపేట మండలం లోని లింగారెడ్డిపల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సు లను ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి సందర్శించారు. రైతుల వద్ద నుండి వచ్చే దరఖాస్తులను పరిశీలించారు, ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంపై అక్కడున్న రైతులకు అవగాహన కల్పించారు.సదస్సులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

## కెసిఆర్ ఉన్నప్పుడే బాగుండే.. రైతులందరూ కేసీఆర్ ని యాది చేస్తున్నారు



**మల్యాల, జూన్ 04(మన వార్త ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాంపూర్ గ్రామంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్లను రంగపేట నుండి కరీంనగర్ వెళుతున్న క్రమంలో రాంపూర్ చౌరస్తాలో ఆపుకొని కెసిఆర్ ఉన్నప్పుడే బాగుండే.... కేసీఆర్ ను ఏమన్నా అంటే పురుగుల పడి చేస్తారని రైతులు తమ ఆవేదనను తెలియజేశారు. ఈ క్రమంలోనే రాంపూర్ గ్రామానికి చెందిన సామ గంగారెడ్డి అనే రైతు మాట్లాడుతూ తనకు గతంలో 10 కరెంటు మోటార్లు ఉండేవని, వాటన్నిటిని నడిపించిన తనకున్న పొలం పూర్తిగా పట్టేది కాదని, కెసిఆర్ పంప్ హౌస్ చేపట్టడం వల్ల రాంపూర్ గ్రామంలో భూగర్భ జలాలు పెరగడం వల్ల పది మోటర్ల స్థానంలో మూడు మోటార్లను మాత్రమే నడిపించుకుంటున్నానని, కరెంటు సైతం నాణ్యతతో రావడం వల్ల మోటర్లు కాలిపోవడం లేదన్నారు. తమకు యాసంగి పంటకు సంబంధించి రైతుబంధు రాలేదని, రుణమాఫీ సైతం కాలేదని ఆవేదన వెలిబుచ్చాడు. కేసీఆర్ ను ఎవరైనా ఏమన్నా అంటే పురుగుల పడి చస్తాడని రైతులకు మంచి చేసిన నాయకుడని కొనియాడాడు.అనంతరం సంఘ ఎర్రన్న అనే రైతు మాట్లాడుతూ గత పాలనే బాగుందని ప్రజలందరూ కేసీఆర్ని యాది చేసుకుంటున్నారని, మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని అన్నారు.అనంతరం రాంపూర్ గ్రామంలో గల రాజస్థాన్కు చెందిన హోటల్ యజమానితో వినోద్ కుమార్ కాసేపు ముచ్చటించడంతోపాటు గిరాకీ ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ పల్లెల్లో పట్టణాల తరహాలో అభిరుచులు, అలవాట్లు ప్రజలలో మారాయని అన్నారు. ప్రజల అభిరుచులు, అలవాట్లు మారడంలో ప్రధానమైన కీలక వనరు ఆర్థిక వనరుని ఆ సంపదను గ్రామీణ స్థాయిలో వ్యక్తులు సాగు రంగం ద్వారా సంపాదించినప్పుడే ఖర్చులు సైతం పెట్టేందుకు వెనకాడన్నారు. ఇందుకు ఉదాహరణగా రాంపూర్ గ్రామంలో ఉండే హోటల్లోనే ఉదయం పూట టిఫిన్, చాయి లభించడంతోపాటు సాయంత్రం పూట స్నాక్స్ లాంటి వస్తువులు లభిస్తున్నాయని, పట్టణాలలో లభించబడేటువంటి వస్తువులు పల్లెల్లో సైతం లభిస్తున్నట్లు ఇందుకు మూల కారణం గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆర్థిక వృద్ధిరేటు పెరగడమే అని అన్నారు. ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ తరపున తాము కొంత సమయం ఇస్తున్నామని,వాళ్లు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చకపోతే రాబోవు రోజుల్లో ఉద్యమ తరహాలో ప్రతిపక్ష పార్టీ పాత్రను పోషించడంతోపాటు మీలాంటి రైతుల సహకారం సైతం అవసరమన్నారు. రైతులు ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదని రాబోవు రోజుల్లో మన పార్టీకే మంచి జరిగే అవకాశం ఉందని రైతులకు మరోసారి భరోసా ఇచ్చారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమణారావు, కృష్ణారావు, కొండపలుకుల రామ్మోహన్ రావు, జక్కుల నాగరాజు, బద్దం తిరుపతిరెడ్డి, జనగాం శ్రీనివాస్, పులి వెంకటేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, బద్దం తిరుపతి, కేతం భూపతిరెడ్డి, కాకర సుదర్శన్, తదితర రైతులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు పెళ్లికి బియ్యం అందజేసిన పరంజ్యోతి...



**చేగుంట జూన్ 4 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల కేంద్రానికి చెందిన సోమ కళావతి భూములు ల కూతురు తేజశ్రీ వివాహం కోసం తన వంతు సాయంగా ప్రముఖ సంఘ సేవకులు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్,అమాలీ సంఘం అధ్యక్షులు సోమ వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్ పొట్టి పోచయ్య , కట్ట శ్రీనివాస్,హమాలీ సంఘం అధ్యక్షులు సోమ వెంకటేష్, భూములుతదితరులు పాల్గొన్నారు

## " భూభారతి చట్టంతో రైతులకు న్యాయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి బదనాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు



**జూన్ 04. మన వార్తా ప్రతినిధి.**

తలకొండపల్లి మండలంలోని బదనాపూర్ లో గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా బుధవారం బదనాపూర్ గ్రామంలో తాసిల్దార్ నాగార్జున అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టంతో ఎలాంటి భూ తగాదాలు రాకుండా 100 సంవత్సరాల ముందు చూపుతో భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని అన్నారు తలకొండపల్లి మండలంలో ఉన్న రైతులందరూ భూ యజమానులు తప్పనిసరిగా ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల యాదగిరి ముదిరాజ్ యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్ స్థానిక నాయకులు లక్ష్మీకాంత్ శేఖర్ గణేష్ గౌడ్ అశోక్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును పరిశీలించిన ఆర్డీవో రమాదేవి



**రామాయంపేట**

**జూన్ 4 (మనవ వార్తా ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో రెండవ రోజు జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని ఆర్డిఓ రమాదేవి సందర్శించి రెవెన్యూ సదస్సులో అధికారులు పనిచేస్తున్న తీరును పరిశీలించారు.ఈ రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ధృవీకరించారు.అదేవిధంగా దరఖాస్తు ఫారములు నమోదు చేశారు.ప్రజల డేటాను ఆన్లైన్ ద్వారా ధృవీకరణ చేసి రికార్డ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామాయంపేట మండలంలో రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి వస్తున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులు జాగ్రత్తగా ఆన్లైన్ లో నవెూదు చేయాలని తెలిపారు.రెవెన్యూ సదస్సులో గ్రామాల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిశీలించి సమస్యలను పరిష్కారం చేసే దిశగానే అధికారులు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రజనీకుమారి మండల ఆర్ఐ గౌస్ మొయినొద్దీన్, గోపి రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మారంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**రామాయంపేట జూన్ 4 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. సురారం మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటైన శిబిరంలో 286 మంది రోగులు చికిత్సలు చేయించుకున్నారు. దీనిలో కంటి పరీక్షలు,ఈసీజీ,ఎముకల సమస్యలు,మెడ మరియు నడుము నొప్పుల వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే లక్ష్యంతో ఉచితంగా మందులు అందజేశారు. అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు చేస్తామని, హైదరాబాద్ కు రవాణా ఖర్చులు మరియు రోగి కోలుకునే వరకు ఆసుపత్రి భరిస్తుందని వైద్యులు హామీ ఇచ్చారు. ఈ వైద్య శిబిరానికి చక్కటి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి గ్రామం నుండి సహకరించిన ప్రతి ఒక్కరికీ,కొత్తగా ఏర్పడిన కమిటీ సభ్యులకు మసాయిపేట మల్లేశం రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధికి చిహ్నమని భావిస్తూ నిరుపేద ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మసాయిపేట మల్లేశం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పొడేళ్ల లక్ష్మణ్ యాదవ్ జిల్లా కోశాధికారి,డిజి. శర్మ,సభ్యులు మద్దెల సత్యం,మాజీ ఎంపీటీసీ సిద్ధ రామిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు నాగరాజు,కిరణ్, రవీందర్,చాకలి నారాయణ,పంచాయితీ గ్రామ కార్యదర్శి మహేందర్,మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు ఉమా శ్రీసాయి,సుర్మి,సాయి నిఖిల్,విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం నాయుడు, మధురిక,మార్కెటింగ్ బాధ్యులు రవి కిరణ్, హరికృష్ణలు పాల్గొన్నారు.

## పేద వైశ్య కుటుంబ ఇంటి నిర్మాణానికిసహకరించిన మిషన్ భగీరథ మాజీ చైర్మన్ఉప్పల వెంకటేష్



**జూన్ 4 మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వైశ్య కుటుంబానికి చెందిన బొజ్జ సురేష్ రాములు ఇంటి నిర్మాణంలో ఫినిషింగ్ కు సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సిమెంట్ వేయించడం జరిగింది. తన ఇంటి నిర్మాణానికి సహకరించిన వెంకటేష్ కి తన కుటుంబంరుణపడిఉంటుందని బొజ్జ సురేష్ తెలిపారు. ఈకార్యక్రమంలోతలకొండపల్లి సీనియర్ నాయకులు కండె జగతయ్య, గోవిందు పాండు. తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సభ స్థలాన్ని పరిశీలించిన రాచకొండ సిపి సుధీర్ బాబు



**-భద్రత ఏర్పాట్ల పనులపై ఆరా..**
**-ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం రోజు సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు భద్రతా ఏర్పాట్లను దగ్గర ఉండి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండి భద్రత ఏర్పాట్లను దగ్గర నుండి మరీ పరిశీలించాలని సూచించారు. సీఎం వచ్చిన దగ్గరి నుండి తిరిగి వెళ్లే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# అంతరాలు లేని సమాజమే సీపీఐ లక్ష్యం




**గజ్వేల్ జూన్ 04 ( మన వార్త ప్రతినిధి జీ మురళి)**భూమికోసం భుక్తి కోసం శ్రామిక జన విముక్తి కోసం సమ సమాజ స్థాపన దేయంగా అంతరాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గత 100 సంవత్సరాలుగా పనిచేస్తుందని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు బుధవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)గజ్వేల్ మండల 17వ మహాసభ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఇందిరచౌక్ నుండి అంబేద్కర్ విగ్రహం గుండా కోలా అభిరామ్ గార్డెన్ వరకు పార్టీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.. అనంతరం సీపీఐ సీనియర్ నాయకులు బట్టు దయానందరెడ్డి గారు సీపీఐ పతాక ఆవిష్కరణ చేసి మహాసభలను ప్రారంభించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధిగా సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ గారు హాజరై మాట్లాడుతూ. ఈ దేశంలో పీడితుల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులపై మేధావులపై ఉప చట్టాలను ప్రయోగిస్తూ జైలులో నిర్బంధిస్తున్నారని సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడం కోసం పాలక ప్రభుత్వాలను ప్రశ్నించనంత మాత్రాన ఈ దేశంలో ఉండకూడదనే ముద్ర వేస్తున్నారని ఆర్ఎస్ఎస్ సాంగ్ పరివార్ శక్తులు నిరంతరం దళితుల మీద ఆదివాసీల మీద ఈ దేశ ప్రజల మీద దాడి చేస్తూ మతం పేరుతో కులం పేరుతో కుట్రలు చేస్తూ మసీదులను చర్చిలను కూల్చాలని నినాదాలు ఇస్తూ కల్లోలాలను సృష్టిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ అనంతరం గజ్వేల్ మండలం మరియు పట్టణ నూతన కౌన్సిల్ ను ఎన్నుకోవడం జరిగింది. గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శిగా శివలింగు కృష్ణ సహాయ కార్యదర్శిలుగా కొండకింది పోచయ్య,మొట్ట శ్రీను మరియు గజ్వేల్ పట్టణ కార్యదర్శిగా సర్గం రాజేశం సహాయ కార్యదర్శిగా కానుగుల రమనకర్ మరియు కౌన్సిల్ సభ్యులుగా బొట్ల సాయి, పిట్ల ఎల్లం, కొరమైన నర్సింలు, దాసరి యాదయ్య, ఉప్పరి యాదగిరి, గూడూరు బలనర్సయ్య ఎన్నికయ్యారు.

# 109 చలాన్లతో ట్రాఫిక్ పోలీసులకు అడ్డంగా దొరికిన వాహన దారుడు




**హనుమకొండ జూన్ 04(మనవార్త ప్రతినిధి)**:ద్విచక్ర వాహనంపై వరంగల్ ట్రై సిటిలో ప్రయాణిస్తూ ట్రాఫిక్ నిబంధనలను గాలికి వదిలేసి తన ఇష్టారాజ్యంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించి తిరుగుతు ద్విచక్ర వాహనదారుడిపై హనుమకొండ నగరంలో ట్రాఫిక్ పోలీసులు అన్‌లైన్ ద్వారా జరిమానా విధిస్తూ పోయారు. ఇలా విధించిన చాలాన్లు రెండు అంకెలు కాదు ఏకంగా మూడు అంకెల చాలాన్లు వున్నాయని బుధవారం సాయంత్రం విధులు నిర్వహింస్తున్న హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి,సదరు వాహనం పై తనిఖీ చేయగా 109 చాలాన్ల ఉన్నాయని బిక్షపతి కి పెండిరగ్‌లో వున్న జరిమానాల మొత్తం 26310 రూపాయలు చెల్లించాల్సిందిగా ఇన్స్పెక్టర్ వాహనదారుడి పెండిగ్ చలాన్ల రసీదులను అందజేసారు వాహన దారునికి. అంతవరకు వాహనం పోలీస్ కస్టడీలో వుంటుందని ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ట్రాఫిక్ కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు.

# వేములవాడలో విత్తన దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ టీం ఆకస్మిక తనిఖీ



**వేములవాడ జూన్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో విత్తనాల, ఎరువుల, పురుగుమందుల వినియోగంలో రైతులకు నాణ్యత కల్గిన ఉత్పత్తులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో వేములవాడ పట్టణంలో బుధవారం రోజున టాస్ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా అధికారులు డీలర్లను ఒప్పించి, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే విక్రయించాలని సూచించారు. కల్తీ విత్తనాల అమ్మకాలు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, అలాంటి చర్యలు తక్షణమే ఆపాలని వార్నింగ్ ఇచ్చారు. అలాగే, ప్రతి వ్యాపారకుడు తన వద్ద రికార్డులను సమగ్రంగా నిర్వహించాలనీ, లైసెన్స్, ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్ లాంటి విషయాలను ద్రు వీకరించుకుని ఉంచాలన్న సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో వేములవాడ సీఐ వీర ప్రసాద్, ముస్తాబాద్ ఏఓ దుర్గారాజు, వేములవాడ ఏఓ సాయి కిరణ్, కోనరావుపేట ఏఓ సందీప్, కానిస్టేబుల్ ఆంజనేయులు మరియు శ్రీనివాస్ గంగరాజు పాల్గొన్నారు. అధికారులు చేపట్టిన ఈ తనిఖీలు విత్తనాల నాణ్యతపై అవగాహన కల్పించడమే కాకుండా, డీలర్లపై పర్యవేక్షణను బలోపేతం చేసినట్లు భావిస్తున్నారు. రైతులు మంచి దిగుబడికి నాణ్యమైన విత్తనాలు వినియోగించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# పకడ్బందీగా 'బడిబాట...



**-బడి ఈడు పిల్లలను బడిలో చేర్చడమే లక్ష్యం...**
**ఈనెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం**

జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 560, ప్రాథమికోన్నత పాఠశాలలు 125, ఉన్నత పాఠశాలలు 131, ఎయిడెడ్ పాఠశాలలు 14 ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా, ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలు, డీఈఓ రమేష్ కుమార్ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభానికి ముందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి చేయాలని డిఇఓ సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాల స్థాయిలో బడిబాట కార్యక్రమంలో రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచడం, గుణాత్మక విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ఆరో తేదీ నుండి చేపట్టనున్న బడిబాటకు ఏర్పాట్లు పూర్తి పూర్తి చేశామని తెలిపారు. ఇదివరకే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి అధికారులతో సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేయడం పూర్తి అయిందని తెలిపారు. మండల స్థాయి, నేడు జూన్ 5న పాఠశాల స్థాయి సన్నద్ధ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జూన్ 6న బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాల స్థా యిలో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. గ్రామస్తుల సహకారంతో బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని సమీప పాఠశాలలో చేర్పిస్తారు. 7న ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి, వారి జాబితా తయారు చేయాలి. 7 నుండి 10వ తేదీ వరకు పాఠశాల పరిధిలోని పిల్లలను గుర్తించి వారు బడిలో చేరేలా చేయడం, అంగన్‌వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించాలి. 12న పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా పండుగ వాతావరణంలో బడి తెరిచి తల్లిదండ్రులను పిలిచి వారితో సమావేశం కావాలి. మంచి ఫలితాలు సాధించిన పూర్వ విద్యార్థులతో ఇతర విద్యార్థులను ప్రోత్సహించాలి. ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ టెక్నాలజీ, డిజిటల్ విద్య ,క్రీడాల తో పాటు అనేక రకాల కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

## బత్తుల వీరయ్య కుటుంబాన్ని పరమర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 4 (మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి అకాల మరణం చెందిన వార్త తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ దిండగల రాజేందర్ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ గిరిబాబు లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లౌడియా సత్యనారాయణ పాల్వంచ టౌన్ అధ్యక్షులు బండి రాజు గౌడ్ యువజన నాయకులు సంకు అనుదీప్ బీసీ సంఘం జిల్లా నాయకులు భూపతి శ్రీనివాస మహిళా సంఘం జిల్లా నాయకురాలు కనుగుంట్ల నిర్మల గాజుల కృష్ణ చిట్లూరు సుధీర్ కుమార్ మామిడాల సాంబశివరావు కత్తి బాలకృష్ణ ఓర్సు ఉపేందర్ చల్ల నాగేశ్వరరావు చింతల శ్రీరామ్ మొక్కల నరసింహారావు గొలుసుల నరసింహారావు పురేటి నవీన్ మాసిన శ్రీకాంత్ మండలంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను అమ్మకాలు కొనుగోలు చేయరాదు...



**జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ చేగుంట జూన్ 4 (మన వార్త ప్రతినిధి నరేందర్)** ప్రభుత్వ భూములను కొనుగోలు చేసిన అమ్మిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ భూములకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా రావడంతో వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని జిల్లా అదన కలెక్టర్ నగేష్ అన్నారు, భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెండో రోజు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును చేగుంట మండలం వల్లభాపూర్ గ్రామంలో తహసిల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు, ఆయన రైతులు చేసుకున్న దరఖాస్తు ఫారాలను పరిశీలించారు, ఎక్కువ దరఖాస్తులు ప్రభుత్వ భూములకు సంబంధించి ఉండడంతో అర్జీదారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములకు కొనుగోలు అమ్మకాలు జరగరాదని ఇట్టి దరఖాస్తుల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన రైతులకు తెలిపారు,సంతోష్, మండల సర్వే రవీందర్ రెడ్డి, పంచాయతీ ప్రత్యేక అధికారి భూమేష్, గ్రామ కార్యదర్శి సువర్ణ, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.